## క్రైస్తవులకు అన్ని విధాలా అండగా ఉంటా

### మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్


మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 25: క్రైస్తవులకు అన్ని విధాలా అండగా ఉంటానని మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. నగరంలోని ఎస్పీ ఆఫీస్ రోడ్ నందు బీఆర్ఎస్ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి, సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గ స్వతంత్ర సంఘాల కాపరులు, సీఎస్ఐ సంఘాల కాపరులు, సీఎస్ఐ పాస్టర్స్ తో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో అజయ్‌కుమార్ మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గంలోని ఎనిమిది(8) పాస్టర్స్ ఫెలోషిప్స్ ప్రెసిడెంట్స్, కార్యవర్గ సభ్యులు, సీఎస్ఐ సంఘాల పాస్టర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని సంఘాల వారు అజయ్ కుమార్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రెండు దఫాలుగా నేను గెలవడానికి క్రైస్తవులు అండగా నిలబడమే ఒక కారణమని, పది సంవత్సరాలు వారికి అన్ని విధాలా అండగా ఉన్నానని, చర్చిలకు స్థలాలు కేటాయించిన విషయంలో, కరోనా సమయంలో, మత సామరస్యం కాపాడడంలో, క్రైస్తవులకు ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో వారికి అండగా ఉన్నానని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ.. క్రైస్తవులందరూ అజయ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రెవ.వేదరత్నం, రెవ.విశ్వం, జడ్.సుధాకర్, పాస్టర్స్ జ్యోజి, వి.సత్యం, సామ్యూల్, కే.బాబురావు, ఎం.శేఖర్ బాబు, బిషప్ లాజరెస్, పాస్టర్ ఏ.జగన్, బాలస్వామి, రెవ.సామేలు, రెవ.ప్రభాకర్, పాస్టర్స్ డి.రవీందర్, సీహెచ్.రాజా, ప్రవీణ్, పవన్ ఉన్నారు.

## జట్పీటీసీ నిశ్చితార్థ వేడుకకు హాజరైన పువ్వాడ, నామా


వధూవరులను ఆశీర్వదిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్, నామా నాగేశ్వరరావు



ఖమ్మం, నవంబర్ 25: ఖమ్మం గట్టయ్య సెంటర్‌లోని జీఎంఆర్ ఫంక్షన్ హాలులో శనివారం రఘునాథ పాలెం జట్పీటీసీ మాలోత్ ప్రియాంక –రామ కృష్ణ నిశ్చితార్థ వేడుక జరిగింది. ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అజయ్‌కుమార్, బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు వేర్వేరుగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బోయినపల్లి కృష్ణమూర్తి, చిత్తారు సింహాద్రి యాదవ్, నామా సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్ తో పాటు నూతన వధూవరుల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## కరుణాకర్‌కు పరామర్శ

ఖమ్మం, నవంబర్ 25: ఖమ్మం నగరంలోని వైఎస్ఆర్ నగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త విసనేపల్లి కరుణాకర్ ప్రమాదవశాత్తు కింద పడి గాయపడి మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మంత్రి అజయ్‌కుమార్ శనివారం కరుణాకర్‌ను పరామర్శించారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖర్చుతో నిమిత్తం లేకుండా ఉచితంగా అన్ని వైద్య చికిత్సలు నిర్వహించాలని ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. పూర్తిగా కొలుకునే వరకు మంచి వైద్యం అందించాలని, త్వరగా కోలుకుని సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించారు. వారి వెంట కాటా సత్యనారాయణ బాబ్జీ, నాయకులు గొల్లపూడి రాంప్రసాద్, మోహన్, వీరేందర్ ఉన్నారు.

## వీవీ పాలెంలో పువ్వాడ జయశ్రీ ఇంటింటి ప్రచారం


వీవీపాలెంలో ప్రచారం చేస్తున్న పువ్వాడ జయశ్రీ

రఘునాథపాలెం, నవంబర్ 25: బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మమత సంస్థల డైరెక్టర్ పువ్వాడ జయశ్రీ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వీ వెంకటాయపాలెం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటు నమూనా బ్యాలెట్ ను చూపుతూ ఈవీఎంలో మొదటి నెంబర్ కారు గుర్తుకే ఓటు వేసి అజయ్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో పువ్వాడ జయశ్రీ కోడలు సాయి శిరిణి, నాయకులు తేజావత్ రామోజీ, వెంపటి కృష్ణమోహన్, వీవీ పాలెం సరపంచ్ రావెళ్ల మాధవి, కుతుంబాక నరేశ్, బానోతు కీమా, రావెళ్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండ.. బీఆర్ఎస్ జెండా

### మీ సమస్యల్లో ఒకడిగా పాలుపంచుకుంటా
### ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు
### ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, తాళ్లూరి జీవన్


నాయకన్‌గూడెంలో గజమాలతో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కందాళను సత్కరిస్తున్న ప్రజలు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి, నవంబర్ 25: బీఆర్ఎస్ జెండా పేదలకు అండ అని, సీఎం కేసీఆర్ చేపడుతున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే, పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాయకన్‌గూడెం, పాలేరు, చౌటపల్లి, కేశ్వాపురం, పలు తండాల్లో ఎన్నికల ప్రచారాల్లో భాగంగా జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. 5 సంవత్సరాలుగా మీ అందరితో కలిసి ఉండి మీ గ్రామాలకు వచ్చిన నేను మళ్లీ పోటీ చేస్తున్నా. మీ అభిమానాన్ని ఎప్పటికీ వమ్ము చేయను, ఎన్నికల కోసం కాకుండా నిరంతరం ప్రజల కోసం ఉంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రాగానే అన్ని హామీలు నెరవేర్చుతుందని, ప్రతి పేదవాడిలో పథకాలు వెలుగులు నింపాయన్నారు.

**ప్రతి గడపకూ సంక్షేమం : డాక్టర్ చంద్రావతి**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని, సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని మాజీ ఎమ్మెల్యే, పాలేరు సమన్వయకర్త డాక్టర్ చంద్రావతి అన్నారు. ప్రచారాల్లో ఆమె మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను గుర్తించి వాటిపై పథకాలను తయారు చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని, మంచి పనులు చేసే వారిని ఆదరించాలని కోరారు.

**బీఆర్ఎస్ చేతల ప్రభుత్వం : తాళ్లూరి**

బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు చెప్పదని, చేతల సర్కార్ అని పాలేరు సమన్వయకర్త తాళ్లూరి జీవన్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ప్రచారాల్లో ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజల మధ్యన ఉండే ఉపేందర్‌రెడ్డికి మళ్లీ ఓటు వేస్తే సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. బీఆర్ఎస్ కొనసాగిస్తున్న పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, జడ్పీటీసీ ఇంటూరి బేబీ, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మారెడ్డి, కాసాని సైదులు, కంచర్ల వీరారెడ్డి, దాసిర బాలకృష్ణ, అద్దంకి ఉపేంద్రాచారి, ఆడెపు మల్లయ్య పాపిరెడ్డి, మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు**

పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో కూసుమంచిలో జీళ్లచెరువుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు అంబాల లింగయ్య బీఆర్ఎస్‌లో చేరారు. టీడీపీకి చెందిన నాయకులు కూడా ఎమ్మెల్యే కందాళకు సంఘీభావం తెలిపి కందాళకు మద్దతు ప్రకటించారు. ఇంటూరి శేఖర్, వేముల వీరయ్య, ఆసీఫ్, చాట్ల పరశురాం, ఇంటూరి హరీష్, ఉమేశ్, నలగాటి నాగయ్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే మన తండాలో.. మన రాజ్యం


ఇంటింటి ప్రచారంలో కందాళ దీపిక


ఇంటింటి ప్రచారం చేస్తున్న కందాళ దీప్తి


బీఆర్ఎస్‌లో చేరినవారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న మండల కార్యదర్శి దేవేందర్‌రెడ్డి

ఖమ్మం రూరల్, నవంబర్ 25: బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మన తండాలో మన రాజ్యం సుసాధ్యం అయ్యిందని ఎమ్మెల్యే కందాళ కూతురు దీపిక అన్నారు. శనివారం మండలంలోని కస్నాతండా పంచాయతీలో ఆమె కందాళ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తండాలో ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో తండాలను పంచాయతీలుగా మార్చారని గుర్తు చేశారు. మండలంలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యం కోసం కందాళ చేసిన కృషిని వివరించారు. మీ కష్టసుఖాల్లో పాలు పంచుకున్న నాయకుడిని ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళకు నెలకు రూ.3వేల సౌభాగ్యలక్ష్మి పథకం. రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆమె కోరారు.

**పిండిప్రోలులో బీఆర్ఎస్‌లో చేరిక**

తిరుమలాయపాలెం, నవంబర్ 25: మండలంలోని పిండిప్రోలులో వివిధ పార్టీల నుంచి 13 కుటుంబాల వారు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన చామకూరి వీరభద్రం, పగిడిపల్లి సునీల్, పదముత్తు జీవన్, పిడతల ఉపేందర్, అశోక్, పోకబత్తిని వినయ్, మెట్టు లాలు, పూజ నరేందర్, పప్పుల చందన్‌కుమార్, దార నాగరాజు, ఏగూరి నాగేంద్రబాబు, మెట్టు శ్రీను, పరికపల్లి ఉప్పలయ్యకు బీఆర్ఎస్ మండల కార్యదర్శి దేవరం దేవేందర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు పనితీరు నచ్చి తాము బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. మండల ఉపాధ్యక్షుడు చామకూరి రాజు, పప్పుల సుధాకర్, పిడతల రవీందర్, పదముత్తు ప్రసాద్, గోపోజు నాగరాజు, పూజ నర్సింహారావు పాల్గొన్నారు.

**కందాళను మరోమారు గెలిపించండి**

బీఆర్ఎస్ అభ్యర్థి, పాలేరు ఎమ్మెల్యే అయిన మా నాన్న కందాళ ఉపేందర్‌రెడ్డిని మరోమారు గెలిపించాలని ఆయన కూతురు కందాళ దీప్తిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఏలువారిగూడెంలో శనివారం రాత్రి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కారు గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపేందర్‌రెడ్డిని గెలిపిస్తే మీకు మరింత సేవలు అందిస్తారని వివరించారు. ఏలువారిగూడెం సర్పంచ్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కేసీఆర్ రావాలి.. అభివృద్ధి కొనసాగాలి

### 24 గంటల కరెంటు ఘనత బీఆర్ఎస్‌దే..
### అభివృద్ధిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుయుక్తులు
### ఎన్నికల ప్రచారంలో పువ్వాడ అజయ్ కుమార్


మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్ కుమార్

రఘునాథపాలెం, నవంబర్ 25: రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ మళ్లీ రావాలి.. అభివృద్ధి కొనసాగాలని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే.. కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. శనివారం సాయంత్రం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అజయ్‌కుమార్ మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తరువాత పాలన చేపట్టిన సీఎం కేసీఆర్ కేవలం నూతన రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. అనతి కాలంలోనే 24గంటల కరెంటు అందించి ప్రతిపక్షాలు సాధ్యం కదని ఎద్దేవా చేసిన మాటలకు సమాధాన ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టే ప్రతి పథకం పేదలకు లబ్ధి చేకూరాలనే ఉద్దేశంతో స్వయంగా రూపకల్పన చేసి ప్రజల ముందుకు తీసుకొచ్చారన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, కేసీఆర్ కిట్లు, రైతుబంధు, రైతు భీమా, దళితబంధు వంటి బృహత్తర పథకాలను తీసుకవచ్చి ఇంటింటికీ చేరే విధంగా చేశారన్నారు. ఆరవై ఏళ్ల పాలనలో కూటిమి పార్టీ నేతలు ఏం చేశారో ఓట్లడిగేందుకు వచ్చిన నేతలను ప్రశ్నించాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు. నాలుగున్నర ఏళ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నేతలు కాలకూట విషం చిమ్మారన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కోర్టుల్లో కేసులు వేసి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. 24గంటలు ఉచిత కరెంటు ఇచ్చిన మహానేత సీఎం కేసీఆర్ కాదా అని ప్రశించారు. నాపై ఓడిపోయిన ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి అబద్ధపు మాటలతో ప్రజలను మోసగించే ప్రయత్నాలు చేస్తున్నాడని, వాటిని నమ్మొద్దని సూచించారు. డ్పీటీసీ ప్రియాంక, సర్పంచ్ మెంటెం రామారావు, మండల అధ్యక్షుడు అజ్మీర వీరూనాయక్, మాజీ ఎంపీటీసీ మాళోతు రాంబాబు, మండల ఉపాధ్యక్షుడు తాతా వెంకటేశ్వర్లు, సంగయ్య, సీతారామయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.